# యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం,ప్రశాంత జీవనం సొంతం: ఎస్పీ అఖిల్ మహాజన్



వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రజలందరి సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వం ఇచ్చిన విలువైన కానుక యోగా అని, యోగాతో మానసిక, శారీరక ఆరోగ్యం, ప్రశాంత జీవనంతో ఆరోగ్యం పై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ ఘాట్ వద్ద ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ

శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం బిజీ బిజీ గా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం యోగా సాధనతో తమ ఆరోగ్యంపై పట్టుసాధించన్నారు.అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యం పట్టించుకోకపోవడంతో ఎన్నో రకాల అనారోగ్యాలకు గురవుతున్నారని అధికారులు , సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవాలందించగలని అన్నారు.

భారతీయతత్వం ప్రతిపాదిస్తున్న సార్వత్రిక విలువల్లాగే యోగా కూడా విశ్వవ్యాప్త భావనను, ప్రాపంచిక ధృక్పథాన్ని బోధిస్తుందన్నారు.అన్ని దేశాల్లోనీ ప్రజలు యోగాలోని శక్తిని, ప్రాముఖ్యతను రోగనిరోధక సామర్థ్యాన్ని గుర్తించి యోగా ను వినియోగంలోకి తీసుకొచ్చాయనీ అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ ల్లా గా కాకుండా , ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఖర్చు లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం యోగ ఆనీ తెలుపారు.యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు కలుగుతాయన్నారు. అధికారులు , సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకోవడం ద్వారా ఆనందకర జీవితాన్ని పొందగలరని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట, గంట పాటు యోగా చేస్తే చాలా వరకూ లైఫ్ స్టయిల్ అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చునన్నారు. ఒత్తిడి, ఆదుర్దా వంటివి లేకుండా ప్రశాంత జీవనం సొంతం అవుతుందన్నారు. యోగ శిక్షకులతో కలసి ఎస్పీ అధికారులు, సిబ్బంది యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, డిఎస్పీ లు చంద్రశేఖర్ రెడ్డి, నాగేంద్రాచారి, సి.ఐ లు సదన్ కుమార్, అనిల్ కుమార్,మధుకర్,ప్రవీణ్ కుమార్, శ్రీలత , ఆర్.ఐ లు యాదగిరి, మాధుకర్, రమేష్ , యోగ గురువు శ్రీనివాస్, ఎస్.ఐ లు సిబ్బంది పాల్గొన్నారు.



## రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి

పెద్దపల్లిటౌన్, జూన్ 21 : ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాల ని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ శ్రీహర్ష జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రాలను తనిఖీ చేశారు. జిల్లా ఆస్పత్రిలో ఉన్న జనరల్ ఓపీ, దంత వైద్య విభాగం, కంటి వైద్య విభాగం, ఎముకలు, కీళ్లనొప్పుల విభాగం, ఆపరేషన్థియేటర్, జనరల్ వార్డ్, సైక్రియాటిక్ విభాగాలను కలెక్టర్ తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల వివరాల గురించి అడిగి తెలుసు కున్నారు. ఆసుపత్రికి సాధారణంగా ఓపీ ఎంతమంది రోగు లు వస్తున్నారు, ఎటువంటి వ్యాధులు అధికంగా నమోద వుతున్నాయన్న అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వైద్యం అందిస్తున్న రోగులకు వారి వైద్య చికిత్స కోర్స్ పూర్తి అయ్యే వరకు ఫాలోఅప్ చేయాలని, డ్యూటీలో ఉన్న వైద్యు ల వివరాలు నోటీసుబోర్డుపై పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారులకు సూచించారు. అనంతరం జిల్లా ఆసుపత్రి సమీపంలో గల మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి ఓటి బ్లాక్, పోస్ట్ ఆపరేటివ్ వార్డ్, చిన్నపిల్లల ఓపీ, ఆరోగ్య మిత్ర, మందులు ఇచ్చే గది, పోస్ట్ నెటల్ వార్డు, రిసెప్షన్లను తని ఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న రికార్డులను పరిశీలించిన కలె క్టర్ ప్రతి రోగి వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా ఆసుపత్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో ఉన్న రోగులతో కలెక్టర్ మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్యసేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ఆసుప త్రి, మాతా శిశు సంరక్షణ కేంద్రంలో పనిచేసే వైద్యులకు, వైద్య సిబ్బందికి, ఇతర సిబ్బందికి బయోమెట్రిక్ విధానం ద్వారా హాజరు నమోదుచేసేలా చర్యలు తీసుకోవాలని ఆసు పత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు. వైద్యులు సకాలం లో విధులకు హాజరు కావాలని అధికారులకు సూచించారు. మాతా, శిశు ఆసుపత్రిలో నెలకు ఎన్ని ప్రసవాలు అవుతు న్నాయో అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రభుత్వ ఆసుపత్రు లలో ప్రసవాల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకోవాలని, మరిన్ని ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ రమాకాంత్, సంబంధిత వైద్య, ఇతర అధి కారులు తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గనుల వేలంపై కార్మికుల కన్నెర్ర

**బీజేపీ సర్కారు వైఖరిపై మండిపాటు**

**ధర్నాలు.. నల్లబ్యాడ్జీలతో నిరసన**

**కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం**

**సమ్మెకు సిద్ధమవుతున్న సంఘాలు**



మంచిర్యాల, జూన్ 21 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)/ గోదావరిఖని/ భూపాలపల్లి రూరల్ : సింగరేణి బొగ్గు బ్లాకుల వేలంపై కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కన్నెర్రజేశారు. సింగరేణివ్యాప్తంగా గనులపై శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. నల్లబ్యాడ్జీలు ధరించి, ధర్నాలు చేసి కేంద్రం దిష్టిబొమ్మలను దహనం చేసి నిరసన తెలిపారు. సింగరేణి జోలికొస్తే ఊరుకునేది లేదని, కేంద్రం దిగిరాకపోతే ఆందోళనలు మరింత తీవ్రం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ పౌరుడైన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ఇక్కడి సింగరేణి బొగ్గు బ్లాకులను వేలం వేయడం దారుణమని, ఇప్పటికైనా టెండర్‌ను విరమించి తెలంగాణకు గుండెకాయలాంటి సింగరేణిని కాపాడాలని కోరారు. కేంద్ర మం త్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన పది రోజుల్లోనే సింగరేణి గనులను వేలం వేస్తున్నారని విమర్శించారు.

బడా పారిశ్రామిక వేత్తలకు తొ త్తులుగా మారి నాలుగు నల్ల చట్టాలు చేశారని మండిపడ్డారు. గనులను వేలం వేయకుండా సింగరేణికే అప్పగించాలని డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డికి ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సహాయ కార్యదర్శి కొంరయ్య వినతి పత్రం ఇచ్చారు. శ్రీరాంపూర్ ఆర్కే 7గనిపై ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు శంకర్‌రావు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి గరిగె స్వామి, టీబీజీకేఎస్ నాయకుడు రాజూనాయక్, శ్రీనివాస్, సీఐటీయూ పిట్ కార్యదర్శి పెరుక సదానందం, డివిజన్ ఆర్గనైజర్ కస్తూరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, మందమర్రి ఏరియాలో ఏఐటీయూ సీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయ ణ, ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. మందమర్రి ఏరియాలోని కేకే-5గని వద్ద ఐక్య కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలు ధరించి కేంద్రం దిష్టిబొమ్మను దహనం చేశారు.

# తండ్రి గుండె మీద కుమారుడి గోల్డ్ మెడల్

### మృతుదేహం పై సాధించిన గోల్డ్ మెడల్ పెట్టీ కొడుకు రోదన గ్రామస్తులను కలిచి వేసిన తీరు..

### కుటుంబ సభ్యుల రోదనలతో మిన్నంటిన గ్రామం

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా : గుండెపోటుతో మరణించిన తండ్రి గుండెల మీద తనయుడు గెలిచిన గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ పెడుతూ రోధించిన హృదయకారట సంఘటన కోనరావుపేట మండలంలో జరిగింది. మండలంలోని వట్టిమల్ల గ్రామంలో బుదవారం రాత్రి అనుముల రాజేశం అనే లారీ డ్రైవర్ వృత్తిలో భాగంగా భద్రాచలం కిరాయి వెళ్లి వచ్చి భోజనం చేసి పడుకొని నిద్రలో గుండెపోటు వచ్చి మరణించాడు. ఆ తండ్రి మరణ వార్త తెలుసుకున్న కుమారుడు పవన్ హైదరాబాద్ నుండి నేరుగా స్వగ్రామానికి చేరుకొని, తండ్రి గుండెల మీద వాలి బోరున విలపిస్తూ, తను రన్నింగ్ లో గెలుచుకున్న గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ త్రండి గుండెల మీద పెట్టి చూడు నాన్న అని అంటూ బోరున విలపించాడు. పవన్ రోదిస్తున్న తీరు గ్రామస్తులందరి హృదయాలను కలిచివేసింది. కాగా మృతుడు రాజేశంది చిన్నతనం నుండే నిరుపేద కుటుంబం కావడంతో కుటుంబ భారం అంతా తన భుజాల మీద వేసుకొని డ్రైవర్ గా విధులు నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తు, కష్టపడి కుమారుడిని చదివిస్తున్నాడు కుమారుడు పవన్ చిన్నప్పటినుండి చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చి టాపర్ గా నిలవడంతో హైదరాబాద్ లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ఫ్రీ సిట్ రావడంతో , రానున్న రోజుల్లో తమ కష్టాలు అన్ని తీరతాయని కుటుంబం అంత సంతోషంగా ఉన్న సమయంలో రాజేశం మృతితో కుటుంబం దిక్కుతోచని స్థితోలో రొడ్డుపడేసింది. మొదటి నుండి టాపర్గర్ నిలిచిన పవన్ ప్రస్తుతం పదోవతరగతి లో స్పోర్ట్స్ లో 400 మిటర్ సీనియర్ రన్నింగ్




లో నాలుగు రౌడ్స్ గెలిచి, ఉత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించాడు. ఆ సంతోషం ఎంతో సేపు లేదు తండ్రి మరణ వార్త వినగానే హఠాత్తుగా స్వగ్రామం చేరిన పవన్ తను గెలిచిన గోల్డ్ మెడల్, సర్టిఫికెట్ ను తన తండ్రి గుండెల మీద పెడుతూ చూడు నాన్న అని అంటూ గుండెలు పగిలేలా రోదిస్తున్న పవన్ చూసి అందరికీ హృదయాలను కలిసి వేసింది. మృతుడు రాజేశం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని ,తన కుమారుడికి ఉన్నత విద్యకోసం ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్

వాయిస్ టుడే న్యూస్, రాజన్న సిరిసిల్ల జిల్లా: అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన మరమ్మత్తు పనులను అదనపు కలెక్టర్ పూజారి గౌతమి పరిశీలించారు. ఎల్లారెడ్డిపేట మండలం పదిర మండల పరిషత్ పాఠశాల, అల్మాస్పూర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాలల కింద చేపట్టిన వివిధ మరమ్మత్తు పనులు తుది దశకు చేరగా, అదనపు కలెక్టర్ పూజారి గౌతమి శుక్రవారం పరిశీలించి, పలు సూచనలు చేశారు. ఇక్కడ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుండె నొప్పితో మృత్యువాత పడ్డ సెంట్రింగ్ కూలీ

రాజన్న సిరిసిల్ల జిల్లాలో సెంట్రింగ్ కూలీగా నిత్యం పనులు ముగించుకుని వచ్చిన కూలి గుండె నొప్పితో మృత్యువాత పడ్డ సంఘటన వేములవాడ రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలో విషాదం నింపింది. వివరాల్లోకి వెళితే రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ పరిధిలో ఉన్న ఎదురుగట్ల గ్రామంలో చంద్రగిరి అంజయ్య 46 సంవత్సరాలు అనే కూలీ ఒక్కసారిగా గుండె నొప్పి రావడంతో ఊపిరాడక మృత్యువాత పడ్డాడు. ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. శుక్రవారం రోజువారి కూలీలో భాగంగా వేములవాడ పట్టణంలో పనులు చేసి వచ్చిన వెంటనే గుండె నొప్పి వచ్చి మృతి చెందారు. ఆయన కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు. గుండె నొప్పితో మృతి చెందిన చంద్రగిరి అంజయ్య మృతుని కుటుంబానికి ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

పెద్దపల్లిటౌన్, జూన్ 21: హాస్టల్ సంక్షేమ అధికారి, డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో పరీక్షల నిర్వహణపై సంబంధి త అధికారులతో అదనపుకలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా జే.అరుణశ్రీ మాట్లా డుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఖాళీగా ఉన్న హాస్టల్ సంక్షేమ అధికారు లు, డివిజనల్ అకౌంట్స్ అధికారి పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసి, దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల24 నుంచి 29వరకు హాస్టల్ సంక్షేమ అధికారులు, ఈనెల 30 నుంచి జూలై 4వరకు డివిజనల్ అకౌంట్స్ అధికారి పరీక్షలను నిర్వహి స్తోందన్నారు. జిల్లాలో మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటుచేయగా, మంథని జేఎన్టీ యూ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లిలో ఉన్న ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, మద ర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షలు జరుగుతాయని తెలిపారు. డీసీపీ అడ్మిన్ సి.రాజు, సీఐ క్రిష్ణ, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి మేరాజ్ మ హ్మూద్, కలెక్టరేట్ సి సెక్షన్ సూపరింటెం డెంట్ ప్రకాశ్, అధికారులు పాల్గొన్నారు.



## విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టండి

కోల్‌సిటీ, జూన్ 21: పోలీసులు విజిబుల్ పోలీసింగ్‌పై దృష్టి పెట్టాలని, నిత్యం ప్రజల మధ్యలో ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్, ఐజీ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం గోదావరిఖని మెయిన్ చౌరస్తాను పరిశీలించారు. పోలీసులు ప్రజలతో మమేకమై ఉండాలని, నడుచుకుంటూ పెట్రోలింగ్ చేయా లని సూచించారు. ప్రజల సమస్యలు, ఇబ్బందులు తెలుసుకుంటూ వారితో మమేకం కావాలన్నారు. ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందు లు లేకుండా చూడాలన్నారు. రద్దీ ప్రాంతాల్లో వాహనాలు తనిఖీ చేసి అనుమా నితులను గుర్తించాలన్నారు. ఆయన వెంట అడిషనల్ డీసీపీ(అడ్మిన్) రాజు, గోదావరిఖని ఏసీపీ రమేష్ అధికారులు ఉన్నారు.

## మాట నిలుపుకోవటంలో కేసీఆర్ ఆదర్శం

**అధికారంలోకి రాగానే పెన్షన్లు పెంచారు**

**రేవంత్ సర్కారు పెన్షన్ బాకీ రూ. 6,223 కోట్లు**

**ఆ డబ్బులతోనే రుణమాఫీ చేసే ప్రయత్నాలు : మందకృష్ణ మాదిగ**

హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 21 (నమస్తే తెలంగాణ): ఇచ్చిన మాటను నిలబెట్టుకోవటంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదర్శవంతుడు అని, అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ కొనియాడారు. హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. పేదల సంక్షేమానికి కట్టుబడి ఇచ్చిన మాటను కేసీఆర్ నిలబెట్టుకున్నారని, తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లను పెంచి, అమలు చేశారని వెల్లడించారు. ఇచ్చిన మాట ప్రకారం రూ.1,000, రూ.2,000 పింఛనును లబ్ధిదారులకు సకాలంలో అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారని గుర్తుచేశారు. ఏపీలో ఇటీవల అధికారం చేపట్టిన చంద్రబాబు కూడా ఇచ్చిన మాటకు కట్టుబడి ఏప్రిల్ నుంచి పెన్షన్లను అమలు చేస్తున్నారని తెలిపారు. కేసీఆర్, చంద్రబాబును ఆదర్శంగా తీసుకోవాలని, సీఎం రేవంత్‌రెడ్డి కూడా తన మాటను నిలబెట్టుకోవాలని సూచించారు.